



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 9 జూన్ 2025 పేజీలు 8


## జల్ పల్లి చెరువు చేపలు

# భలే రుచి

### జోరుగా చేపల విక్రయాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 08): మృగశిర కార్తె సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి పెద్ద చెరువు సమీపంలో చేపల విక్రయాలు జోరందుకున్నాయి. జల్ పల్లి చెరువులో కిలో చేప ధర 100 నుంచి 150 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. మృగశిర కార్తె పురస్కరించుకొని మామూలు రోజుల కంటే రెండింతల ధర పెంచిన, కొనడానికి ఏమాత్రం వెనకాడరు. వారాల తరబడి చేపలను నిలువ ఉంచి విక్రయిస్తున్న, ఎగబడి కొనుగోలు చేసేందుకు ముందుకొస్తారు. అయితే నగరంలో ఎంత ప్రాముఖ్యమైన ఫిష్ మార్కెట్లలో కొనుగోలు చేసిన జల్ పల్లి చెరువుల చేపల రుచి వేరు అంటున్నారు. మిగతా 2లో

## అంబేద్కర్ జ్ఞాన మాలలో

# ఆస్ట్రేలియా బృందం

### తెలంగాణ బతుకమ్మ, బోనాలతో సంప్రదాయ స్వాగతం



కీసర,మేజర్ న్యూస్, (జూన్ 7): 175వ అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమం కీసర మండల కేంద్రంలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆస్ట్రేలియన్ డెలిగేషన్ మినిస్టర్, పార్లమెంట్ సెక్రటరీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆస్ట్రేలియా నుండి వచ్చిన బృందానికి తెలంగాణ ఆడపడుచులు సంప్రదాయ బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీ షీనాకు బోనం, బతుకమ్మను మల్లారెడ్డి స్వయంగా అందజేశారు."ఆస్ట్రేలియా విద్య, అభివృద్ధిలో ముందుంది. మిగతా 2లో

# అప్పు పుడ్తలే...

- సగటు జీవికి తప్పని తిప్పలు
- కరోనా తర్వాత మారిన పరిస్థితులు
- బిల్లులు రాక లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు
- భూములున్నా రాని భరోసా
- కొందరి మోసాలతో అందరికి కష్టాలు
- ఆర్థిక మాంద్యంలో మార్కెట్



పల్లెలు నమ్మకానికి పుట్టినిల్లు.. పల్లెలు ఎంత స్వచ్ఛమైనవో మనుషులు అంతే స్వచ్ఛమైన వారు.. ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే, తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది.. లక్షల రూపాయలు కాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి..కానీ ఇదంతా ఒకప్పటి మాట.. ఇప్పుడు పల్లె, పట్నం తేడా లేదు.. ఎక్కడా అప్పు పుట్టడం లేదు. చే బదులూ అందడం లేదు. అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణణాతీతం. ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది. గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. బంధువులు, స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది. వాటితో అవసరాలు తీర్చుకొని, డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు. ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు, నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు. అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం, అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొ నడంతో అప్పు పుట్టడం లేదేమోనని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు. మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 8) : వివరాలు 3లో

# నివాస గృహాలపై హైవోల్టేజి విద్యుత్ తీగలు

### ప్రమాదపుటంచున ప్రజలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 08) : నివాస గృహాలపై నుండి హైవోల్టేజి విద్యుత్ లైన్ ఉంటడంతో ఆ గ్రామ ప్రజలు అనునిత్యం భయభ్రాంతులకు గురవుతుఊనే ఉన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఎప్పుడు ఎలాంటి సంఘటన జరుగుతుందోననే ఆందోళన వారిని వదలడం లేదు. కేశంపేట మండలంలోని పాపిరె డ్డిగూడ గ్రామంలో నివాస గృహాలపై నుండే 11 కెవి విద్యుత్ లైన్ ఉండటంతో ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సుమారుగా 30 ఇండ్లపై నుండి 11 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని వాపోతున్నారు. గతంలో వర్షాకాల సమయంలో పలు ప్రమాదకరమైన సంఘటనలు జరిగాయని, అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా తమ సమస్య తీరడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంబోత్సవానికి హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎదుట గ్రామస్థులు తమ సమస్యను విన్నవించారు. తమ నివాస గృహాలపై ఉన్న 11కెవి విద్యుత్ లైన్‌లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ప్రతి రోజు భయానక వాతావరణంలో కాలం వెల్లదీస్తునామని వారు వాపోయారు. ఎంతో కాలంగా తమను వేదిస్తున్న సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు మొరపెట్టుకున్నారు.

## అక్రమ నిర్మాణాల వసూళ్లపై చూపుతున్న శ్రద్ధ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో చూపడం లేదని మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్..






గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 08) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి బాలాజీ నగర్ ను ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 51 ప్రభుత్వ స్థలంలో చెత్తాచెదారాలతో నిండిపోయి దుర్గంధబరితంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని శానిటేషన్ అధికారుల పై మండిపడ్డ బిజేఎంసీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోనిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాలతో నిండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి బాలాజీ నగర్ కాలనీ ఇండస్ వ్యాలీ చంద్ర విహార్ నగర్ కాలనీ యాదయ్య నగర్ కాలనీ వాసులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు స్పందించడం లేదని తెలిపారు. కార్పొరేషన్ శానిటేషన్ అధికారి తన బాధ్యతను పక్కనపెట్టి అక్రమ నిర్మాణాల వసుల్లపై శ్రద్ధ చూపుతున్నారని . తన బాధ్యతను సక్రమంగా నిర్మించాలని లేనిపక్షంలో ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారుల వ్యవహార శైలి మార్చుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు ధాన్గట్ల అరుణ్ కుమార్, సాయి బాలాజీ నగర్, యాదయ్య నగర్ , ఇండస్ వ్యాలీ, చంద్ర విహార్ నగర్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేటి పొదుపు రేపటి భవిష్యత్తుకు ఆధారం

## శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం 20 వార్షికోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 08)కుల సంఘాల ద్వారా నేడు కొంత పొదుపు చేసుకుంటే రేపటి భవిష్యత్తులో అది మనకు ఆధారంగా ఉంటుందని, శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ, పద్మశాలి పొదుపు సంఘం సభ్యులు తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 20వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘాన్ని 2005 జనవరి 16న, 16 మందితో ప్రారంభమైన పొదుపు సంఘం నేడు 720 మంది సభ్యులుగా చేరి, పద్మశాలి పొదుపు సంఘం 20 వసంతాలు పూర్తి చేసుకుందని సంఘం సభ్యులు తెలిపారు. 20వ వార్షికోత్సవం సందర్భంగాశ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం భవనంలో ఉదయం 9:30 గంటలకు పద్మశాలి పొదుపు సంఘం పాలక మండలి సభ్యులు శ్రీ భక్త మార్కండేయ స్వామికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి, సంఘ ఉద్దేశ్యము గురించి సంఘ సభ్యులకు వివరించారు. సంఘంలో అప్పులు, వడ్డీలు,ఆలస్య రుసుము, సంఘ బీమా పథకము, కళ్యాణ జ్యోతి నిధి, విపత్ సహాయ నిధి, పెన్షన్ డిపాజిట్లు, పెన్షన్ నిధి, భవన నిధి, మరణ ఉచిత సహాయము లాంటి పథకాల ద్వారా సంఘ సభ్యులకు అందే ప్రయోజనాల గురించి సంఘంలో ఉన్న సభ్యులకు వివరించారు. సంఘం నిర్వాహణలో సహకారం అందిస్తున్న సంఘ సభ్యులకు, శ్రేయోభిలాషులకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపకులు గుర్రం శ్రీనివాస్, వినాయక సంఘం అధ్యక్షులు కే లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను సంఘం తరఫున ఎన్నుకున్నారు. అధ్యక్షులు మసున రవికుమార్, ముఖ్య సలహాదారులు వడిగ చర్ల పరమేష్, గుర్రం ధనరాజ్, ఉపాధ్యక్షులు ఓగ్గు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి వెంకటేష్, కోశాధికారి కెంచె శ్రీకాంత్, సహాయ కార్యదర్శి పున్న విష్ణు, పాలకవర్గ సభ్యులు గుద్దేటి బిక్షపతి, పుప్పాల శ్రీనివాస్, పాలాది శ్రీనివాస్, ఉప్పల రమ్య, గుర్రం నరేష్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మంత్రి పదవి ఇవ్వాలని

### రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన మాజీ కౌన్సిలర్ కె .ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 08)తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి . బీసీ సామాజిక వర్గానికి చెందిన రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కు క్యాబినెట్ లో స్థానం కల్పించాలి అని కోరిన నార్సింగ్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కె .ఉషారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలకు మంత్రివర్గం లో తీసుకోకపోవడం తో అసహనం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి .ప్రకాష్ గౌడ్ వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది రికార్డు సొంతం చేసుకున్నారు అని అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానని ధైర్యం ఇచ్చే మంచి వ్యక్తిత్వం ఉన్న నాయకుడు అని. ఆయనను ఎవరు సహాయం చెయ్యమని అడిగిన వారు శత్రువులైన సరే వారికి సహాయం చేసే గొప్ప గుణం ఉన్న మృదుస్వభావి అని కొనియాడారు . ప్రతినిత్యం ప్రజలతో ఉండడంతోపాటు ప్రభుత్వ పథకాలను పేదలకు అందించడంలో ముందంజలో ఉంటారని అన్నారు. ప్రజాసేవలో అనుభవం ఉన్న ప్రజా నాయకుడు ప్రకాష్ గౌడ్ కు మంత్రి పదవి లో స్థానం కల్పించాలని నియోజకవర్గం తరఫున ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరారు.

## డప్పు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 08)రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. డప్పు నవీన్ కుమార్ జన్మదిన సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బి జె ఎం సి.. బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు స్వామి, శివకుమార్, మదర్ వలి, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లి చెరువు చేపలు

# భలే రుచి

**మొదటిపేజీ తరువాయి...** చేపల పులుసు ప్రియులు. జల్ పల్లి చెరువులో చేపల పెంపకాన్ని కందికల్ గేట్ గంగపుత్ర సంఘం, జల్ పల్లి శ్రీరామ ఫిష్ సొసైటీ సంఘం నిర్వహిస్తుంటాయి. ఈ చెరువులో చేపలు పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ కూచిపూడి నుంచి కొర్రమీను, గ్యాస్ కిట్, కట్టా, రవ్వతో పాటు వివిధ రకాల చేప పిల్లలను తీసుకొచ్చి ఈ చెరువులో పెంచుతుంటారు. చెరువు నిర్వహణతో పాటు చేపల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటారు. మృగశిర కార్తెని పురస్కరించుకొని ఆదివారం నగర నలుమూలల నుంచి చేపలు కొనేందుకు జల్ పల్లిచెరువుకు తరలి వస్తుంటారని వారికి కావలసిన చేపలు సరఫరా చేస్తామని పెంపకం దారులు చెబుతున్నారు. జల్ పల్లి చెరువు చేపలను కొనుగోలుకు పరిసర గ్రామాల ప్రజలతోపాటు పాతబస్తీ ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు చేపల కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. ఈ చెరువులో చేపలు పెంపకంతో దాదాపుగా 130 కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని గంగపుత్రులు తెలిపారు.

## అంబేద్కర్ జ్ఞాన మాలలో

# ఆస్ట్రేలియా బృందం



**మొదటిపేజీ తరువాయి...** మన విద్యార్థులు అక్కడ చదవాలనే ఉద్దేశం తోనే నేను కూడా ఆ దేశాన్ని సందర్శించాను," అని మల్లారెడ్డి తెలిపారు. అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమంలో విదేశీయుల పాల్గొనడం గర్వకారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా బృందానికి అంబేద్కర్ చిత్రపటం అందించి, శాలువాతో సత్కరించారు.

## 26వ డివిజన్ లో శ్రీహిల్స్ ఫెస్ 1 ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్లో శ్రీహిల్స్ ఫేస్ 01 ముఖద్వారం (కమాన్) నిర్మాణాన్ని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు రవీందర్ చారి, ఎన్ వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. శ్యామ్ రావు, కోశాధికారి వెంకటరెడ్డి, బహుణ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, అభిమానులు యువకులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 08): తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రేత్యకంగా మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యారంగంలో అనుభవం ఉన్నవారితో పాటు సామాజిక న్యాయంపై నిబద్దత కలిగిన వారిని విద్యాశాఖ మంత్రిగా నియమిస్తే బడ్జెట్ వినియోగం, పాలనలో పారదర్శకత ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ప్రేత్యకంగా మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించలేదన్నారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి ఉన్నట్లయితే రాష్ట్ర విద్యావ్యవస్థను బలోపేతం చేయవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అప్పు పుట్టదే...



- సగటు జీవికి తప్పని తిప్పలు
- కరోనా తర్వాత మారిన పరిస్థితులు
- బిల్లులు రాక లబోదిబో మంటున్న కాంట్రాక్టర్లు
- భూములున్నా రాని భరోసా
- కొందరి మోసాలతో అందరికి కష్టాలు
- ఆర్థిక మాంద్యంలో మార్కెట్

**పల్లెలు నమ్మకానికి పుట్టినిల్లు.. పల్లెలు ఎంత స్వచ్ఛమైనవో మనుషులు అంతే స్వచ్ఛమైన వారు.. ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే, తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది.. లక్షల రూపాయలు కాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి..కానీ ఇదంతా ఒకప్పటి మాట.. ఇప్పుడు పల్లె, పట్నం తేడా లేదు.. ఎక్కడా అప్పు పుట్టడం లేదు. చే బదులూ అందడం లేదు. అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణణాతీతం. ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది. గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. బంధువులు, స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది. వాటితో అవసరాలు తీర్చుకొని, డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు. ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు, నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు. అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం, అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొనడంతో అప్పు పుట్టడం లేదేమోనని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు.**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 8) :** నమ్మకానికి పుట్టినిల్లు పల్లెలు.. పల్లెలు ఎంత స్వచమైనవో పల్లె మనుషులు అంతే స్వచ్ఛమైనవారు.. ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది.. లక్షల రూపాయలుకాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి.. కానీ ఇదంతా ఒకప్పటి మాట ఇప్పుడుపల్లె, పట్నం తేడా లేదు, ఎక్కడా అప్పు పుట్టడంలేదు. చేబదులూ అందడం లేదు. అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణణాతీతం. ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది. గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. బంధువులు, స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది. వాటితో అవసరాలు తీర్చుకొని, డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు. ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ



వ్యాపారులు, నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు. అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం, అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొనడంతో అప్పు పుట్టడం లేదమోనని సామాజిక వేత్తలు పేర్కొంటున్నారు. ఆరుగాలం సాగులో శ్రమించే రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. సాగుకు పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గి కష్టానికి తగిన ఫలితం రాక తీవ్ర నిరాశలో రైతులు ఉన్నారు. స్వయం ఉపాధి కులవృత్తులను నమ్ముకుని, చిరువ్యాపారులు కుటుంబాలు సాకుతున్న వారంతా వ్యాపారాల్లో పోటీ పెరిగి ఆదాయం తగ్గడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి అద్దె, ఇతర అవసరాలు తీర్చుకోవడం పెను భారంగా మారింది. రోజు వారి కూలీల పరిస్థితి ఎంత కష్టించినా పొట్టకు బట్టకు అన్నట్లు ఉండటంతో పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఇలా ప్రతీపనికి అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.

**కొందరి తీరు... అందరికి శాపం.. :**

అప్పు తీసుకున్న వారు సకాలంలో చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారం పూర్తిగా చతికిలపడింది. వడ్డీ వ్యాపారానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడం, డబ్బుల కోసం నిలదీసే పరిస్థితి లేకపోవడంతో వడ్డీ వ్యాపారులు ఎక్కువ శాతం దెబ్బతిన్నారు. పోలీసులు అప్పు ఇచ్చిన వారిని ఇబ్బందుల పాలు చేసిన ఘటనలతో వడ్డీ వ్యాపారులు ఆ వ్యాపారాలను వదిలేశారు. ఇచ్చిన డబ్బులు రాక వడ్డీ వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో వడ్డీ వ్యాపారం పరిస్థితి కూడా అధ్వాన స్థితికి చేరింది. దీంతో కొందరి తీరు నిజాయితీపరులకు కూడా అప్పపుట్టని పరిస్థితి తీసుకువచ్చింది. ఇదిలా ఉండగా అప్పు ఇచ్చి, పుచ్చుకునే సమయంలో మధ్యవర్తులుగా ఉన్న వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు. అవసరం మేరకు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో స్నేహితులు, బంధువుల మధ్య గొడవలు దారితీస్తున్నాయి. అవి కాస్తా బంధాలు తెగిపోయేలా చేస్తున్నాయి.

**మోసాలు తెస్తున్న తంటా...:**

నమ్మించి మోసం చేస్తున్న పలువురి తీరుతో సామాన్యులకు అప్పు పుట్టని పరిస్థితులు దాపురించాయి. నిజాయితీగా కడదామన్నా.. అత్యవసరమైనా అప్పు పుట్టడం లేదు. మండల వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని కొన్నేళ్ల పాటు స్థానికులతో సత్సంబందాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నమ్మించి రూ. కోట్లు అప్పుల తీసుకోవడం, తాకట్టు పెట్టుకుని డబ్బులు ఇవ్వడం, ఎక్కువ వడ్డీలిస్తామని డబ్బులు తీసుకుని ఆ తర్వాత ఉడాయించారు. ఇలాంటి ఘటనలు అప్పు ఇస్తే తిరిగి రావని, ఇక నుంచి అప్పులు ఎవరికీ ఇవ్వద్దని చాలామంది నిర్ణయానికొస్తున్నారు. దీంతో అప్పు పుట్టకుండా పోతోంది.

**కాంట్రాక్టర్ల లబోదిబో...:**


ప్రభుత్వ పనులు చేసి డబ్బు సంపాదిం చాలనుకున్న నాయకులు కొందరు సర్పంచ్, ఎంపీటీసీలు చేయకూడని అప్పులు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశారు. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా బిల్లు రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో తాజా మాజీ ప్రజా ప్రతినిదుల్లో సర్పంచ్లు ఎక్కువ మంది రూ.15 నుంచి రూ.60 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు. అప్పులిచ్చిన వారు నిలదీస్తుండటంతో వారి భూములను విక్రయించి అప్పు చెల్లించిన దాఖలాలూ ఉన్నాయి. ప్రభుత్వ కాంట్రాక్టు పనులతో లాబాలు రాకపోగా కనీసం పెట్టుబడి డబ్బులు సకాలంలో రాక భూములు పోగొట్టుకుని ఆందోళన చెందుతున్నారు.

**కరోనా తర్వాత మారిన పరిస్థితులు :**

దేశ వ్యాప్తంగా కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన తరవాత కేంద్రం లాక్డౌన్ విధించిన తరవాత అందరి తలరాతలు తలకిందులయ్యాయి. కోట్ల రూపాయల ఆదాయ మార్గాలు ఒక్కసారిగా నిలిచిపోవడం, దాచుకున్న కొన్ని డబ్బులను పొదుపుగా ఖర్చు చేయడం, స్థిర చర ఆస్తులు అమ్మకాలు పడిపోవడంతో మార్కెట్లో అప్పులు ఇచ్చే పరిస్థితి ఒక్కసారిగా ఆగిపోయింది. అప్పటికే అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడం, అనారోగ్యాలతో చాలా మంది చనిపోవడం ఆసుపత్రుల పాలవడంతో ఇచ్చిన వారు డబ్బులు వసూలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఇకపై ఎవరికి అప్పు ఇవ్వకూడదని అంతగా ఒక్కసారిగా వడ్డీ వ్యాపారాలు నిలిచిపోయాయి. భూములు కొనుగోలు చేసినా ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ సైతం కుప్పకూడంతో అవసరానికి డబ్బులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో మార్కెట్ అంతా ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతోంది.

**భూములున్నా... రాని భరోసా :**

భూ క్రయవిక్రయాలతో ఎక్కువ లాభాలు గడించవచ్చన్న నమ్మకంతో సామాన్యులు అధిక వడ్డీకి అప్పులు తెచ్చి మరీ భూములు కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగం బాగా నడుస్తుందని, శ్రమ లేకుండా త్వరగా ధనవంతులు కావచ్చన్న ఆలోచనతో అప్పులు చేసి





**రూ.5 వేలు అవసరం ఉంది అని సహాయం అడిగితే నమ్మకంతో 8.900 గ్రాముల బంగారు చైన్ ఇస్తే గిరివి పెట్టుకుని రూ.50 వేలు తీసుకున్న దాసరి నరేందర్ (ఫైల్ ఫోటో)**

అడ్డగోలుగా భూములు కొనిపెట్టుకున్నారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది. రెండేళ్లుగా సరిగ్గా వ్యాపారంలో వృద్ధి లేకపోగా, కొనుగోళ్లు నిలిచి వారి ఆర్థిక పరిస్థితి ఆందోళకరంగా మారింది. అప్పులిచ్చిన వారి



వేదింపులతో వారి పరిస్థితి మునిగిపోయే నావాలా మారింది. కోట్లు పెట్టి ఇళ్ల నిర్మాణాలు చేస్తే అవి ప్రస్తుతం విక్రయం కాక అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు.

**తాకట్టే ఆధారం...:**

ఒకప్పుడు మాట మీద డబ్బులు వడ్డీకి ఇచ్చేవారు. బ్యాండ్ పేపర్లో, ఇతరత్రా కాగితాల మీదనే నమ్మకంతో వడ్డీ వ్యాపారం కొనసాగేది. ఇప్పుడు మార్కెట్ పరిస్థితులు, కొందరు తీరు సరిగా లేకపోవడంతో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

అప్పు ఇవ్వాలంటే ప్లాట్, భూములు, బంగారం తాకట్టు పెడితే గాని అప్పు పుట్టడం లేదు. అప్పు ఇచ్చే వారి పేరు మీద భూమి, ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుడు, బ్యాంకుల్లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టడం ద్వారానో అప్పులు తీసుకుంటున్నారు. తాకట్టు లేనిదే అప్పు దొరకని పరిస్థితి. బ్యాంకుల్లో ప్రతి రోజూ గోల్డ్లోన్ కోసం వందల మంది వరకు అప్పులు తీసుకుంటున్నట్లు బ్యాంకు అధికారులు తెలుపుతున్నారు.



# కాసుబాగ్ భూబాధిత రైతులకు అండగా–శ్రీరాములు

▶▶ అందెలరైతులపై దాడి చేస్తే ప్రతిదాడి తప్పదు – శ్రీరాములు ▶▶ భూ కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి... అందెల

▶▶ డిమాండ్ఏసిపి గారి హామీతో ఆందోళనను విరమించుకున్న రైతులు




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): రైతులపై దాడులు చేస్తే ప్రతి దాడి తప్పదని, బాధిత రైతులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు అండగా నిలిచారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం సర్వేనెంబర్ 119(613) లో గల కాసుబాగ్ రైతులకు సంబంధించిన భూములను అక్రమంగా కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి రౌడీలు, గుండాలతో కాపలా ఏర్పాటు చేసి అడ్డు వచ్చిన రైతులపై దాడులు చేస్తూ బెదిరిస్తున్నారని, బాధిత రైతులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు దృష్టికి రావడంతో ఆదివారం ఉదయం శ్రీరాములు రైతులకు మద్దతుగా ధర్నా కార్యక్రమానికి బయలుదేరారు. బయలుదేరే క్రమంలో శ్రీరాములు ని ఏసీపీ మరియు వారి సిబ్బందితో కలిసి అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడంతో వెంటనే బాధిత రైతులు మరియు బిజెపి నాయకులు శ్రీరాములు నివాసానికి పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... అమాయకమైన రైతుల భూములను అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే రైతులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి ప్రతి దాడి ఉంటుందని కబ్జాదారులకు శ్రీరాములు హెచ్చరించారు. శాంతియుతంగా ఉన్న ప్రాంతాన్ని కొందరు భూ బకాసురులు నాశనం చేసే కుట్రలు జరుగుతున్నాయని, గ్రామస్తులందరూ పార్టీలకతీతంగా రైతులకు అండగా నిలవాలని కోరారు. అనంతరం ఏసిపి రైతులకు అతి తొందరలో న్యాయం జరిగే విధంగా చూస్తామని, రైతుల భూముల నుండి బౌన్సర్లను లేకుండా చేస్తామని, రైతుల భూములలో వ్యవసాయం చేసుకునే విధంగా వెసులుబాటు కలిగిస్తామని హామీ ఇవ్వడంతో శ్రీరాములు రైతులు ఆందోళనను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎంసి బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి, నాయకులు, మాజీ కార్పొరేటర్లు, బిజెపి కార్యకర్తలు యువకులు, అభిమానులు బాధిత రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

▶▶ కళ్యాణం తిలకించి, స్వామి వారి దర్శనం చేసుకున్న మామిడిపల్లి గ్రామస్తులు ▶▶ ముఖ్య అతిథులుగా పాల్గొన్న అందేలా శ్రీరాములు







జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 08):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలో దొంతరాల గుట్టపై శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈనెల 3న గురువారం దొంతరాల గుట్టపై మల్లన్న స్వామి ఆలయంలో ప్రారంభమైన శ్రీ మల్లికార్జున స్వామి సహిత కేతమ్మ చౌడలమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి మహిళలు ఊరేగింపుగా పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారికి బోనాలు సమర్పించారు. ఆదివారం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించి, ఒగ్గు కళాకారులచే సూర్య బోనం, అగ్ని గుండాలు, గొలుసు తెంపుట కార్యక్రమాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి గడప కడగడంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్, ఆలయ ముఖద్వారం నిర్మాణ దాత మారబోయిన రాజు యాదవ్, షేర్ లింగంపల్లి,పటాన్ చెరువు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్ లను ఆలయ నిర్వాహకులు యాతం పవన్ కుమార్ యాదవ్, పేర మోని నరేష్ యాదవులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, బండారి గోపాల్ యాదవ్, గుర్జని గణేష్ గౌడ్, లీక్కీ శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్ యాదవ్, అశోక్ ముదిరాజ్, మల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి, మహేందర్ యాదవ్, దశరథ్, శంకరయ్య యాదవ్, ఎలగ పల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అందిస్తున్నా రని ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి

**– ప్రతి కార్యకర్త ఒక్కో మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడండి – స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:9): మండల కేంద్రము లో నీ ఆర్యసమాజం లో బి జే పి మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో ఆదివారం నాడు జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సొల్కం రెడ్డి పాల్గొన్నారు. సోల్ కమ్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను ఉద్దేశించి రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనచేద్దాం అని ఆయన అన్నారు. మన దేశ ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ను లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుందా అని ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోవాలన్నారు. మన దేశ ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేశారని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోయ కూర్మయ్య. గంగా బస్వరాజ్. శ్రవణ్ కుమార్. గొల్ల రాజు. నర్సింలు. నవీన్. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు అండగా ఏఎమ్ సి మాజీ చైర్మన్

▶▶ కిడ్నీ సంబంధిత వ్యాధి, పక్షవాతంతో మంచం పట్టిన నిరుపేద దళిత కుటుంబానికి ఏనుక శేఖర్ వైద్య ఖర్చులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసిన బి.కె.ఆర్ ▶▶ అనారోగ్యంతో పాటు ఇల్లు కూలి ఇబ్బందుల్లో ఉన్న శేఖర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామి



మాడ్గుల, మేజర్ న్యూస్( జూన్ 08): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఏనుక శేఖర్ నిరుపేద దళితకుటుంబికుడు. ఆయన గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు పక్షవాతం తో బాదపడుతూ మంచం పట్టి వైద్యానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు కొల్కులపల్లి మాజీ వార్డు సభ్యులు ఏనుక శ్రీశైలం ద్వారా తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి చలించిపోయారు. ఈ మేరకు ఏఎమ్ సి మాజీ చైర్మన్ ఆదివారం బాధితుడి కుటుంబీకులను స్వగ్రామమైన కొల్కులపల్లికి పిలిపించి శేఖర్ వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో బాధిత కుటుంబీకుల ఇల్లు కూలిపోవడంతో స్పందించిన బికెఆర్ శేఖర్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న ఆ నిరుపేద దళిత కుటుంబీకులంతా ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు ఏనుక శ్రీశైలం, చెన్నకేశవులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు నివాళి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 08): బీఆర్ఎస్ పార్టీకి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాలమృతి తీరని లోటని షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు పట్టణంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ముఖ్య కూడలిలో మృతి చెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్‌చైర్మెన్ నరేందర్, మాజీ వైస్ చైర్మెన్ నటరాజ్, నాయకులు నారాయణ, చంద్రశేఖర్, లక్ష్మణ్ నాయక్, వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, రాఘవేందర్, శరత్ కృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

**బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్**



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 08) : యువత తమకు నైపుణ్యం ఉన్న రంగాలలో రాణిస్తూ స్వయం శక్తితో ఎదగాలని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో బైకని మహేందర్ యాదవ్, మహిపాల్ యాదవ్ లు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ఇరానీ టీ స్టాల్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీరాల రమేష్ మాట్లాడుతూ.. యువత అన్ని రంగాలలో రాణిస్తూ .. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిందం రఘుపతి, పున్నం రాము, ఎండీ జానీపాష, మొగ్రి ఐలయ్య, చిందం జంగయ్య, బీజేపీ నాయకులు పాండాల జంగయ్య గౌడ్, నూకం రాజు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఆకారం కృష్ణ, లాలగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్



## అంతాయిపల్లిలో భూమిపూజ చేసిన ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూన్ 8):** పేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయి పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజనాల శ్రీధర్ రెడ్డి, వార్డు యువకాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ– "ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేదలకోసం ముందడుగు వేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరుగుతోంది" అని చెప్పారు.జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, నియోజకవర్గ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అర్హులందరికీ ఇళ్లు మంజూర య్యాయన్నారు.ప్రతి పక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఇలాంటి దుష్ప్రచారాలను ప్రజలు పట్టించుకోకూడదు. ఇంకా మంజూరుకాని అర్హులందరికీ త్వరలో ఇండ్లను మంజూరు చేస్తాం. ఈ ప్రక్రియ కొనసాగుతుంది" అని తెలిపారు.

## బడిబాట లక్ష్యం నెరవేరాలంటే

# చిత్తశుద్ధి ఉండాలి

### జే.వీ.వీ నాయకుడు ప్రసాదరావు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 8) :** ప్రొఫెసర్ జయశంకర్ పేరిట నడుపుతున్న బడిబాట కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ప్రజలు ఉమ్మడిగా చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక జనవిజ్ఞాన వేదిక నాయకుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జే.వీ.వీ ప్రసాదరావు అన్నారు. గౌడవెల్లి సాకేత్ ప్రణామంలో నివసిస్తున్న ఆయన ఆదివారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టడానికి అనేక సూచనలు చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు సరిగా లేవని, కొన్ని పాఠశాలలు మూతపడి కనుమరుగవుతుంటే ప్రైవేట్ పాఠశాలలు మాత్రం దినదినాభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఫలితంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పులు వస్తున్నాయని తెలిపారు. దీని ప్రభావం మానవ సంబంధాలపై కూడా పడుతుందని వివరించారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ప్రభుత్వానికి , సమాజానికి భాద్యత ఉండాలన్నారు. విద్యా విలువలు గ్రహించిన సామాన్య ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టాలన్నారు. సుశిక్షితులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి రూ.లక్షలు వెచ్చించే కంటే అస్తిత్వంలో ఉన్న ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని ప్రసాదరావు సూచించారు. ఇందుకు విద్యా శాఖ పాఠశాలల పునఃప్రారంభానికి ముందే టీచర్లను సన్నద్ధులను చేసి తల్లిదండ్రులలో నమ్మకం కలిగించే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని మరింత పౌష్టికంగా అందించడంతోబాటు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని సూచించారు. స్థానిక పాఠశాలల పిల్లల సంఖ్య పెంచడానికి స్థానిక సంస్థల ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను భాగస్వాములను చేయాలన్నారు.

# దేశానికి సేవ చేయడమే బిజెపి లక్ష్యం...



బిజెపి పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

## మూడు చింతల పల్లి పురపాలక సంఘం బీజేపీ పార్టీ ఇంచార్జ్ గౌరారం జగన్ గౌడ్

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్08)** దేశానికి సేవ చేయడమే బిజెపి లక్ష్యం అని బిజెపి మూడు చింతలపల్లి పురపాలక సంఘం ఇన్చార్జ గౌరారం జగన్ గౌడ్ అన్నారు. ఆదివారం మూడు చింతలపల్లి పురపాలక సంఘం బిజెపి పార్టీ అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జగన్ గౌడ్ మాట్లాడుతూ....
ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే ద్యేయంతో ఎన్నో సంస్కరణలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. అనంతరం బిజెపి పార్టీ పురపాలక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగ రాజు చారి, ఎస్టి మోర్చా అధ్యక్షులు సుధాకర్ నాయక్, యువమోర్చా నాయకులు సాయిబాబా, జాం సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, సింగం విజయలక్ష్మి, దొండ మహేష్, రాంపల్లి పరమేష్,జి.వెంకటేష్ నాయక్, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ఈనెల 30 వరకు

## లబ్ధిదారులు తొందర పడాల్సిన అవసరం లేదు - డీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్,08):** మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం పంపిణీ ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 15వ తేదీ వరకే పంపిణీ కొనసాగుతుందన్న వదంతులతో రేషన్ కార్డు దారుల్లో గందరగోళం నెలకొనిందని ఆయన తెలిపారు. లబ్ధిదారులు తొందరగా రేషన్ డిపోల వద్దకు వెళ్లి బియ్యం తీసుకోవాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి వారి వాటా పూర్తిగా ఇవ్వబడుతుందని డీఎస్ఓ పేర్కొన్నారు. ఈ విషయాన్ని అన్ని రేషన్ డిపోల వద్ద స్పష్టంగా వెల్లడించామని, అవసరమైతే కార్డు దారులు డిపో డీలర్లను సంప్రదించవచ్చని సూచించారు. రేషన్ కార్డు దారులు ఎలాంటి అనవసర ఆందోళనకు లోనవ్వకుండా, ఈ నెల 30వ తేదీ లోపు సరుకులను సౌకర్యంగా తీసుకోవచ్చని శ్రీనివాస్ రెడ్డి ఈ ప్రకటనలో తెలిపారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు...

## ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



### బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్08)** ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్‌లో మూడవరోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కట్ట మీనా కుమారి, ప్రధానోపాధ్యాయులు కళ్యాణి, ఉపాధ్యాయులు రవీంద్ర చారి, శివలక్ష్మి, లలిత మమత రాఖి తదితరులు పాల్గొన్నారు.

# బాస్‌పల్లిలో బడిబాట కార్యక్రమం




**దోమ, మేజర్ న్యూస్ (జూన్ 08)**: మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బాస్ పల్లి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరు కలిసి ప్రతి ఇల్లును సందర్శించారు. ఈ సందర్భంలో గ్రామంలోని మాజీ సర్పంచ్ తలారి అనంతయ్య ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తన కూతురు అయినా శ్రీనిక ను 1వ తరగతిలో చేర్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధి కి తన వంతు సహాయంగా రూ. 10000 లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అనంతయ్య మాట్లాడుతూ గ్రామంలోప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది. ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు తల్లిదండ్రులకు ఫీజుల భారం లేని చదువు. నాణ్యమైన విద్య మన ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందన్నారు. అలాగే పాఠశాల అభివృధికి ఎల్లవేళలా తోడు ఉంటామనితెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అందెల శ్రీరాములు





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): మామిడిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందేల శ్రీరాములు హాజరయ్యారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు హాజరై మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములునీ ఘనంగా స్వాగతించి, ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... తెలంగాణ సంప్రదాయం సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది లాంటివి అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మన ప్రాంత ప్రజలందరిపై మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమోని నరేష్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, ఎలగపల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, కడారి మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పెరమోని నరేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, గురూజని గణేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే

**-కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు భీంభరత్**

**-విద్యార్థులకు, యువకులకు బెల్ట్స్ అందజేత**






చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 8) ఃఆత్మ, స్వీయ రక్షణకు కరాటే ఎంతోగానో ఉపయోపడుతుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. సెన్సాయ్ జపాన్ చోటేఖాన్ కరాటే డో అసోషియేషన్ ఇండియా ఆధ్వర్యంలో కె. క్రిష్ణ బ్లాక్ బెల్ట్ 5వ డాన్ టెక్నికల్ డైరెక్టర్ అండ్ ఆర్గనైజర్, జంగయ్య బ్లాక్ బెల్ట్ 7వ డాన్. రాములు, 4వ డాన్లు చేవెళ్ల, షాబాద్ మండలాల్లో 70 మంది విద్యార్థులకు, యువకలకు కరాటే వేసవి కాల ప్రత్యేక శిక్షణ శిభిరం 45 రోజుపాటు నిర్వహించారు. ఆదివారం ఈ శిక్షణ శిబిరం ముగిసింది. విద్యార్థులకు, యువకులకు బెల్ట్స్ పరీక్ష నిర్వహించారు. బెల్ట్ పరీక్షలకు ఛీప్ ఎగ్జామినర్గా ఎండి ఖాజాపాషా, జపాన్ చోటేఖాన్ కరాటే డో అసోషియషన్ సెల్ఫస్టైల్ ప్రెసిడెంట్ 8వ డాన్ వచ్చారు. విద్యార్థులు, యువకులు ప్రదర్శించిన కరాటే, టెక్నికల్ను పరీక్షించారు. ప్రతిభ కనబర్చిన వారిని వివిధ బెల్ట్లకు అర్హులుగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ చేతులమీదుగా విద్యార్థులకు, యువకులకు బెల్ట్లలను ప్రధానం చేశారు. ఈంసదర్భంగా ఆయన మాట్లాడుతూ..నేడు బాలికలపై, మహిళలపై వేదింపులు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరాటేతో వాటిని నుంచి బాలికలు, మహిళలు రక్షణ పొందవచ్చుని వెల్లడించారు. అదేవిధంగా కరాటే నెర్చుకుంటే శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం, ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో పోలీస్, ఆర్మీ వంటి ఉద్యోగ అవకాశాల్లో మెరిట్ మార్కులు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, విద్యార్థులు, యువకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల కార్యాచరణలో భాగంగా పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): వందరోజుల ప్రణాళికలో భాగంగా శనివారం నాడు పరిసరాలను పరిశుభ్రత వ్యర్థాల విభజనపై అవగాహన నిర్వహించారు. అదేవిధంగా కాలనీలో మైకు ప్రకటన, ఇంటింటికి అవగాహన ప్రచారాలు కాలర్ ట్యూన్లు, చెత్త ను వేరు చేయడం, కంపోస్టు ఉత్పత్తి,సైనేజ్ బోర్లును ఏర్పాటు చేయడం, పారిశుధ్యం ప్రజారోగ్యం గురించి అవగాహన కల్పించారు. వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ లేకుండా వాణిజ్యం మిశ్రమ ఆస్తుల గుర్తింపు ట్రేడ్ లైసెన్స్ తో నివాస ఆస్తులను గుర్తించడం వాణిజ్య వినియోగంలోకి మార్చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏబీసీ ప్రచారాలు వ్యర్థాలను సేకరించే వారి ప్రొఫైల్ నీటి మట్టాలలో క్లోరినేషన్ పరీక్ష వీది విక్రేతల సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు స్వయం సమూహ గ్రూపులకు బ్యాంకు లింకేజీ వీధి విక్రతల సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు కార్యక్రమాలను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సరస్వతి హాజరు కాగా కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్ డి. వెంకన్న, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, శంకర్, మౌనిక, వార్డు ఆఫీసర్లు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొత్తూరు, మేజర్ న్యూస్ ( జూన్ 08): కొత్తూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1998%-%99 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని పాపిరస్ రిసార్ట్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు పద్మ, బిక్షపతి, నారాయణలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదపూజతో గురుభక్తిని చాటుకున్నారు.అనంతరం తమ పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో ఘనంగా ఆత్మీయ సమ్మేళన సభ



యాచారం, మేజర్ న్యూస్(జూన్ 8):తాము చదువుకున్న నంది వనపర్తి ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు 2005-06 పదవ తరగతి విద్యార్థులు గత స్మృతులను తలుచుకుంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 2005 -06 పూర్వ విద్యార్థులు తమకు చదువు నేర్పిన గురువులను అతిథులుగా ఆహ్వానించి, పుష్పాలతో పాద సేవ చేస్తూ, పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి, గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఎన్నో తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నామని, మధుర స్మృతులు మదిలో మెదులుతున్నాయని, కల్లాకపటం లేని చిన్ననాటి జ్ఞాపకాలు తలుచుకుంటే అంతులేని ఆనందం కలిగిందని, 20 సంవత్సరాల తర్వాత తమకు చదువు చెప్పిన గురువులను కలవడం, తోటి విద్యార్థులను కలవడం సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2005-06 నంది వనపర్తి పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న గిరిజన సంఘాలు

**-గిరిజన సమావేశానికి తరలకుండ దశరథ్ నాయక్ ముందస్తు అరెస్ట్**

**-రేవంత్ సర్కార్ మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసింది**

**-ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్**



కడ్తాల్, మేజర్ న్యూస్ ( జూన్ 08): తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాకముందు అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్నా ఇచ్చిన హామిలను విస్మరించి గిరిజనులను మోసం చేస్తున్నదని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్.పి.టి.సి జర్పుల దశరథ్ నాయక్ ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు గిరిజన సంఘాల పోరాటం ఆగదని ఆయన ఉద్ఘాటించారు. ఈ మేరకు ఆదివారం హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గిరిజన సమావేశానికి హాజరుకావడానికి వెళుతున్న దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనలాంటి గిరిజన నేతలను అరెస్టు చేసినంత మాత్రాన ప్రభుత్వంపై ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): బడంగ్ పేట్ 11 కెవి ఫీడర్లో చెట్లు కొట్టివేయడం జరుగుతుందినీ బడంగ్ పేట్ విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ ప్రకటన వెల్లడించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడి ప్రాంతాలు భీష్మ నగర్, షిరిడి ఎంక్లేవ్, గాండ రెడ్డి ఆర్ కాలనీ, సాయి గోకుల్, సాయి నగర్, రైతు బజారు, లేనిన్ నగర్, హుడా కాలనీ అనుపమ కాలనీ, బృందావన్ కాలనీ, చింతల్ కుంట, లేనిన్ నగర్ పాతవిలేజి, ఉండవని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి

# ఇందిరమ్మ ఇళ్లను అందిస్తాం...

### డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి





**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 08):** కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కులకచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ లో మంగలి సుజాత, లింగంగారి పద్మ ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటి నిర్మాణాల కోసం ముగ్గు వేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కడుమూరి బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చెల్లిమిళ్ల ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ మంగలి బిచ్చయ్య, టీ గోపాల్, సి గోపాల్, శివప్రసాద్, కేశవులు, అక్బర్, చోటు, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మారుతి కిరణ్ బూనేటీ



**దోమ, మేజర్న్యూస్ (జూన్ 08)ః**
దోమ మండలపరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన బోయిని చెన్నయ్య , తమ్ముని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి. ఈ కార్యక్రమంలోబిజెపి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు ,జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ బిజెపి సీనియర్ నాయకులు మంచంపల్లి నర్సింలు, బాలు, బిజెపి యువ నాయకులు ప్రకాష్ , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చేల్లాపూర్ ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్**
మండలం లోని చెల్లాపూర్ గ్రామం లో ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ గత నెల రోజుల నుండి కొనసాగింది. చివరికి కొడంగల్ జట్టు ఫైనల్ లో గెలుపొందరు.రన్నర్ గా మెదక్ తండా విన్నర్ జట్టు కు కొడంగల్ టీం కు 30000.వెయ్యిలు తో పాటు స్టిల్ కప్పు అందజేశారు.రన్నర్ జట్టు మెదక్ తండా కు కోట్ల హన్మంత్ ముదిరాజ్ సొంత డబ్బులు 20000 వెయ్యిల రూపాయలు అందజేశారు.ఈ సందర్బంగా మాజీ విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల దృఢంగా శారీరకంగా ఉంటారన్నారు.అదేవిదంగా ఆరోగ్యాంగా ఉంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాజీజడ్పీటీసీ పకిరప్ప ఏబీఎన్ రిపోటర్ హన్మంతు.డి రాజప్ప.యు నర్సింలు.కె నర్సింలు. యు.జగదీష్. మేనేజ్ మెంట్ శ్యామ్ సుందర్.చిన్న. కె మహిపాల్ రఘు. సుంకరి శ్రీనివాస్. సి మహిపాల్.డి వెంకట్. ఆర్గనైజర్స్ సంతోష్. డి రవి. జి పకిరప్ప. కె మహేష్. కె రవి. కె రాము. రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేను కలిసిన మహిళా నాయకురాలు




**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 8):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకురాలు నర్మదా కిష్టప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆమె పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొడంగల్ నియోజకవర్గం లో పార్టీ బలోపేతంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు ఆమె తెలిపారు.

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శిగా చెల్లక శ్రీధర్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జూన్, 08):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా చెల్లక శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి నియామక పత్రం జారీ చేయగా ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి ఇంచార్జి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. పార్టీ పటిష్టతకు చేస్తున్న కృషిని గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన పదవిని సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెల్లక శ్రీధర్ పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,మాజీ జడ్పీటీసీ



**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 08)** మండల కేంద్రంలోని హాస్టల్ వార్డెన్ వీరానందం కుమారుడు శ్రీనాథ్ వివాహం తాండూర్ లోని వినాయక కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించిన యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,తిమ్మాయిపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జర్నలిస్టు విశ్వసాయి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 8)** :జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి అమ్మవారి మొక్కు తీర్చుకోవడానికి మేడ్చల్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ విశ్వసాయి టీజీ 08 జడ్ 0014 అనే నంబర్ గల మేడ్చల్ పట్టణం నుంచి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో వెళ్తున్న సమయంలో మేడ్చల్ పట్టణానికి చెందిన వ్యక్తికి సంబంధించిన సుమారు రూ. 20వేలు విలువ గల మొబైల్ ఫోన్ బస్సులో దొరకడంతో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మేడ్చల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సమాచారం ఇవ్వడంతో మేడ్చల్ పోలీసుల సహకారంతో మొబైల్ ఫోన్ యజమానిని పిలిచి సదరు వ్యక్తికి ఫోన్ ఏఎస్ఐ సమక్షంలో మొబైల్ ఫోన్ అందజేశారు.

# కీసర వార్డు కార్యాలయం తొలగించవద్దు...

**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 8):** కీసర వార్డు కార్యాలయాన్ని స్థానికంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కీసర ప్రధాన కూడలిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ధర్నా నిర్వహించారు. "మా వార్డు కార్యాలయం మాకే కావాలి" అంటూ నినాదాలు చేస్తూ, అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నాయకపు వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, "కీసర గ్రామ పంచాయతీని దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనం చేయడమే కాక, ఇప్పుడున్న వార్డు కార్యాలయాన్ని కూడా కీసర నుంచి తీసుకెళ్లడం సరికాదని" ఆవేదన వ్యక్తం చేశారు. దమ్మాయిగూడకు వెళ్లాలంటే ఆటోలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ రంగలోకి వచ్చి, కీసర వార్డు కార్యాలయాన్ని స్థానికంగా కొనసాగించాలని కోరారు. అతనితోడు, "ఈ కార్యాలయ పరిధిలో వన్నిగూడ, కీసరగుట్ట, దయారా, రెడ్డిగూడెం వంటి పలు గ్రామాలు ఉన్నాయి. వాటికి ఇది కేంద్ర బిందువు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ముద్దం వెంకటేష్, కీసరగుట్ట ట్రస్టు బోర్డు సభ్యుడు పోషబోయిన రాజు, మాజీ వార్డు సభ్యులు తుడం శ్రీనివాస్, రాగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు

# పోచమ్మ తల్లి ఆశీస్సులు పల్లెలపై ఉండాలి

## మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జీ కేఎల్ఆర్



కేఎల్ఆర్ సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 08): ఆరోగ్య తెలంగాణ, అవినీతి అంతం, యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గాలు వచ్చేలా చల్లని దీవెనలు మహేశ్వరం నియోజకవర్గంపై పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వేడుకున్నారు. ఆదివారం కందుకూరు మండలం లేమూరు గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గ్రామస్తులంతా కలిసి గుడి నిర్మాణంతోపాటు అమ్మవారి విగ్రహం ప్రతిష్టించటం సంతోషమన్నారు. ప్రతీ బిడ్డపై శక్తిరూపిణి ఆశీస్సులు ఉండి యువతకు ఉద్యోగ, ఉపాధి దొరికేలా చూడాలని కిచ్చెన్న అమ్మవారిని వేడుకున్నారు. కల్యాణం, బోనాలను గ్రామస్తులంతా కలిసి ఓ పండుగలా జరుపుకోవటం పల్లె ఐక్యతకు నిదర్శనమన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై పోచమ్మ తల్లి దయ ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మూల హనుమంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రానా ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్, ఆలయ నిర్వాహకులు మూల హన్మంత్ రెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, డిల్లి శ్రీధర్ ముదిరాజ్, ఎలుక సుధాకర్ రెడ్డి, ఇమ్మిడి జంగయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్, అందుగుల సత్యనారాయణ, దంతోజు నర్సింహా చారి మంచాల భాస్కర్, గుల్వి దేవేందర్, గజాడి ఐలయ్య, రాకేష్ గౌడ్ చిత్తరి లక్ష్మయ్య, కేసీడి భుపాల్ రెడ్డి, రామప్రతాప్ రెడ్డి, మూల శ్రీకాంత్ రెడ్డి, గజాడి మల్లేష్, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మికత, భక్తిభావాల పెంపుకు

# సంపూర్ణ సహకారం

◆ శ్రీనివాసుల గూడ హనుమాన్ ఆలయాభివృద్ధి, విగ్రహప్రతి ష్టాపణోత్సవాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి లక్ష రూపాయల విరాళం



**నందిగామ, మేజర్ న్యూస్ ( జూన్ 08):** ఆధ్యాత్మికత, భక్తిభావాల పెంపుకు సంపూర్ణ సహకారం అందిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం శ్రీనివాసుల గూడ గ్రామంలో హనుమాన్ దేవాలయ అభివృద్ధి, విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజహితానికి పాల్పడేవారికి దైవానుగ్రహం సిద్ధిస్తుందని, ప్రజలంతా భక్తి భావాలు అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, నాయకులు సతీష్, నవీన్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 8) : ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం దయ్యాల బోడు తాండకి చెందిన తరుణ్ తన సెల్ ఫోను పోగొట్టుకున్నాడు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆమనగల్లు ఎస్సై బి. వెంకటేష్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ వి. రఘునాయక్ సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ గుర్తించి ఆదివారం బాధితుడికి ఎస్సై వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడ ఎస్సై,పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశాడు.

### మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం

# నిరాశను రేకేత్తిస్తుంది



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 8): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం లేకపోవడం నిరాశను రేకెత్తిస్తుందని మైనారిటీ నాయకుడు ఎస్.ఎం.గౌసన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఉన్న అమిర్ అలీ ఖాన్ను మంత్రి వర్గంలో తీసుకుంటే బాగుండేదన్నారు. ముస్లింలకు సమచిత స్థానం దక్కడం లేదని ముస్లిం క్యాడర్, మైనారిటీల్లో అసంతృప్తి నెలకొందన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును సీజ్ చేసిన తహసీల్దార్ వెంకటస్వామి



**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 08)** అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపును యాలాల పోలీసులు సీజ్ చేశారు. మండలంలోని కోకట్ చివరి లో వైష్ణవి మోటారు వెనుక వైపు పోలీసు శాఖ తహసీల్దార్ ఆదేశాల మేరకు అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరి,ఆర్ఐ వేణు తెలిపారు.

# నేడు తాండూర్ డిఎస్పి కార్యాలయం ముట్టడి

### కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య డిమాండ్



**యాలాల మేజర్ న్యూస్:(జూన్ 08)** మండల కేంద్రంలోకేవీపీస్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ. నిందితులు మద్దూరు ప్రవీణ్,మద్దూర్ అశోక్,ఈడీకి శివకుమార్, కోడంగంటే చరణ్ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తాండూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తాండూర్ డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత గ్రామం బెల్కటూరు దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులాస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని హెచ్చరించారు.